
పెద అలవలపాడు వద్ద జగనన్నకు అభివాదం చేస్తున్న గ్రామస్తులు


చింతలపాలెం వద్ద బస్సు యాత్రకు స్వాగతం పలికేందుకు ఎదురుచూస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు, మహిళలు

జన నీరాజనం

- సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బ్రహ్మరథం పట్టిన కనిగిరి ప్రజలు
- అడుగడుగునా ఆప్యాయంగా పలకరింపు
- భారీ జనసందోహం మధ్య ముందుకు సాగిన బస్సుయాత్ర
- ఎండను సైతం లెక్క చేయకుండా జననేత కోసం ప్రజల ఎదురుచూపు
- జయహో జగన్ అంటూ నినాదాలు


జగనన్నకు స్వాగతం పలుకుతున్న రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి తదితరులు


కనిగిరిలో అశేష జన సందోహం మధ్య సాగుతున్న మేమంతా సిద్ధం బస్సు యాత్ర

కనిగిరి రూరల్/వెలిగండ్ల/పామూరు/హెచ్‌ఎం పాడు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాకతో కనిగిరి పట్టణం జనసంద్రమైంది. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో పాటు జగనన్న అభిమానులు మండుటెండను సైతం లెక్క చేయకుండా జగనన్న కోసం ఎదురుచూశారు. ఓ వైపు ఎండ తీవ్రత అధికంగా ఉన్నా.. తమ అభిమాన నేతను చూసేందుకు, ఆత్మీయంగా పలకరించేందుకు, కరచాలనం చేసేందుకు పోటీ పడ్డారు. జై జగన్.. జై జై జగన్ నినాదాలతో హోరెత్తించారు. పట్టణంలోని ప్రతి వీధి నుంచి ప్రజలు బయటకు వచ్చి అభిమాన నేతపై పూల వర్షం కురిపించారు. అక్కడక్కడ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సులో నుంచే ఆత్మీయ అభివాదం చేశారు. కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు. నియోజకవర్గంలోని అన్ని మండలాలతో పాటు కనిగిరి పట్టణంలోని అన్ని వార్డులతో పాటు వివిధ గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు ప్రజలు ఎండను సైతం లెక్క చేయక రోడ్డుపై నిలుచున్నారు. ఏరువారిపల్లి, చింతలపాలెం వద్ద, పట్టణంలోని చర్చి సెంటర్‌లో గుమ్మడి కాయల హారతులతో, పొక్లెయిన్ల సహాయంతో భారీ గజమాలలుతో స్వాగతం పలికారు.

అడుగడుగునా అపూర్వ స్వాగతం

నియోజకవర్గంలోని పీసీపల్లి మండలం పాలేటిగంగకు ఆదివారం ఉదయం 10 గంటలకు బస్సు యాత్ర చేరుకుంది. బస్సు యాత్రకు కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, కందుకూరు అభ్యర్థి, ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, పీసీపల్లి మండల కన్వీనర్ బొర్రారెడ్డి, ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ అధ్యక్షుడు పోలు జయరామిరెడ్డిలు ఘన స్వాగతం పలికారు. అలవలపాడు, చింతలపాలెం ప్రజలకు అభివాదం చేసుకుంటూ రామాపురం, బండ్లపాలెం, గుదేవారిపాలెం మీదుగా కనిగిరి మండలం హాజీస్‌పురానికి బస్సు యాత్ర చేరుకుంది. హాజీపురం వద్ద వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి ఆధ్వర్యంలో మహిళలు గుమ్మడి కాయలు కొట్టి హారతులిచ్చారు. అనంతరం గజమాలతో సీఎం జగన్‌ను సత్కరించారు. కనిగిరి మున్సిపాలిటీ సమీపంలోని చింతలపాలెం వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చేరుకుంది. ప్రతి చోట ప్రజలు సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని కలిసేందుకు పోటీ పడ్డారు. వికలాంగులు, వృద్ధులు, మహిళలను జగన్‌మోహన్‌రెడ్డి పలకరించి వారికి ఇచ్చిన వినతులు స్వీకరించారు. ఏరువారిపల్లి వద్ద వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సర్పంచ్ దమ్ము వెంకటయ్య, స్థానిక పార్టీ నేతలు గజమాలతో స్వాగతం పలికారు. దద్దాల నారాయణ సతీమణి దద్దాల మంజుభార్గవి, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితారెడ్డి, పార్టీ మహిళావిభాగం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని సుజాతారెడ్డి గుమ్మడి కాయలతో దిష్టితీసి, కర్పూర హారతులతో స్వాగతం పలికారు. గ్రామాల్లో జై జగనన్న, వెల్‌కమ్ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. అశేషంగా తరలివచ్చిన జనవాహినికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిరునవ్వుతో నమస్కరిస్తూ ముందుకు సాగారు. కార్యక్రమాల్లో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్‌చింతల చెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, ఏఎంసీ చైర్మన్ సాల్మన్ రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ వై.సరితారెడ్డి, వాసవీసత్ర సముదాయాల చైర్మన్ దేవకి వెంకటేశ్వర్లు, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, పార్టీ రాష్ట్ర కార్యదర్శులు సుజాతరెడ్డి, డాక్టర పెరుగు మురళీ కృష్ణా, దేవకి వెంకటేశ్వర్లు, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, చింతం శ్రీను, డాక్టర్ రసూల్, మూలే గోపాల్‌రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, వార్డు కౌన్సిలర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఇతర నేతలు పాల్గొన్నారు.

ఎండను సైతం లెక్కడ చేయకుండా..

అనుకున్న సమయానికంటే సుమారు రెండున్నర గంటలు ఆలస్యంగా కనిగిరికి బస్ యాత్ర చేరింది. అయినా జగన్‌మోహన్‌రెడ్డిపై ఉన్న అభిమానంతో కనిగిరి ప్రజలు ఎండను సైతం లెక్క చేయకుండా నీరాజనాలు పలికారు.


జై జగన్ ప్లకార్డులతో దద్దాల మంజుభార్గవి, కౌన్సిలర్లు




బస్సు ఎక్కిన అభిమానం...


పొన్నలూరు: బస్సుయాత్రకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

హోరెత్తిన అభిమాన గళాలు

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుయాత్ర సుమారు 2.10 గంటలకు కనిగిరి పట్టణంలోని చర్చి సెంటర్ వద్ద ఆగింది. బస్సులో నుంచి పార్టీ ఒంగోలు పార్లమెంట్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులరెడ్డి, కనిగిరి అభ్యర్థి దద్దాల నారాయణ యాదవ్, కనిగిరి ఎమ్మెల్యే, కందుకూరు అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు, మున్సిపల్ చైర్మన్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ వాహనం పైకి ఎక్కారు. తర్వాత సీఎం వైస్ జగన్‌మోహన్‌రెడ్డి బస్సుపైకి వచ్చి నలు వైపులా ఉన్న ప్రజానీకానికి చిరునవ్వుతో అభివాదం చేశారు. ఆ తర్వాత చైర్మన్ అబ్దుల్ గఫార్ ముస్లిం సంప్రదాయ పద్ధతిలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చొకం వేసి, టోపి ధరించారు. ఒక్కసారిగా చిరునవ్వుతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అందరినీ పలకరించడంతో ఆ పది నిముషాలు పట్టణమంతా జై జగన్ నినాదం మార్మోగింది. పట్టణంలో బస్సు యాత్ర జరిగినంత సేపు ప్రజలు ఎంతో ఉత్సాహంతో నినాదాలు చేశారు. పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

సీఎం బస్సులో ప్రయాణం..

సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో కలిసి బస్సు ప్రయాణంలో దద్దాల నారాయణ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, కుమార్తె సహస్రలు ప్రయాణం చేశారు. బస్సుయాత్ర రోడ్ షోలో సీఎం మాస్క్ ధరించి, ఫ్యాను గుర్తుకే ఓటు అంటూ ప్లకార్డ్ ధరించి ప్రత్యేక ఆకర్షణగా మున్సిపల్ వైస్ చైర్మన్ పులిశాంతి కుమార్తె సహస్ర కన్పించింది. దీంతో సీఎం వైఎస్ జగన్ ఎంతో ఆప్యాయతగా సహస్రను, పులి శాంతిని బస్సులోకి ఆహ్వానించారు.

క్లుప్తంగా

నేటి నుంచి మూడో రౌండ్ పొగాకు వేలం

కొండపి(మర్రిపూడి): కొండపి పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నుంచి మూడో రౌండ్ వేలం ప్రారంభిస్తున్నట్లు నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. బోర్డు పరిధిలోని గ్రామాలకు కేటాయించిన తేదీల్లో ఒక్కో బ్యారన్‌కు 4 బేళ్లు మాత్రమే వేలానికి తీసుకురావాలని స్పష్టం చేశారు.

చలివేంద్రం ప్రారంభం

కొండపి(మర్రిపూడి): మండలంలోని కె.ఉప్పలపాడు గ్రామంలో ఆదివారం హెల్పింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కూలింగ్ మినరల్ వాటర్ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. గత ఎనిమిదేళ్లుగా వేసవిలో చలివేంద్రం ఏర్పాటు చేస్తున్న సంస్థ నిర్వాహకులను గ్రామస్తులు అభినందించారు. కార్యక్రమంలో సంస్థ గౌరవ అధ్యక్షుడు రాఘవేంద్రశర్మ, డి.సుధాకర్, బాలకృష్ణ, మధు, విష్ణువర్ధన్ రెడ్డి, రవి, వంశీ, దాసు, దయానందం, వెకటరెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బస్సు కిందపడి ఇద్దరికి తీవ్ర గాయాలు

పామూరు: ప్రమాదవశాత్తు బస్సు కిందపడి ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన ఆదివారం పామూరులోని నెల్లూరురోడ్డులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. కనిగిరి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు చెన్నైకు వెళ్తోంది. ఈ సమయంలో స్థానిక నెల్లూరురోడ్డులో పామూరుకు చెందిన ఇద్దరు యువకులు బైక్‌పై బస్‌ను ఓవర్‌టెక్ చేసేందుకు మార్జిన్ దిగి బస్‌ను క్రాస్‌చేసి తిరిగి రోడ్డు మార్జిన్ నుండి బైక్‌ను రోడ్డుమీదకు ఎక్కించబోగా బైక్ అదుపుతప్పి పడిపోయింది. ఘటనలో వినుకొండ సుజయ్‌కు తలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే విధంగా సంగబోయిన వెంకట దినేష్‌కు నడుములు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రథమ చికిత్స అనంతరం సుజయ్‌ను నెల్లూరులోని ప్రైవేట్ వైద్యశాలకు, వెంకట దినేష్‌ను ఒంగోలులోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతున్నారు.

కనులపండువగా పల్లకి సేవోత్సవం

సీఎస్‌పురం(పామూరు): మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం రాత్రి స్వామి పల్లకీసేవోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. అర్చకులు స్వామి మూలవిగ్రహమూర్తి, ఉత్సవ మూర్తికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం పల్లకి సేవోత్సవం నిర్వహించారు. ఈఓ శ్రీగిరిరాజు నరసింహ బాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, మాజీ చైర్మన్ పాములపాది మాధవప్రసాద్, వెంకట్రావు, పాల్గొన్నారు.

'మేమంతా సిద్ధం'కు తరలిన నేతలు


వెలిగండ్ల నుంచి బస్సు యాత్రకు తరలివెళ్తున్న నాయకులు


సింగరాయకొండ : ఊళ్లపాలెం నుంచి వెళ్తున్న పార్టీ నాయకులు

వెలిగండ్ల: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బహిరంగ సభ, బస్సుయాత్రకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. వెలిగండ్లలో మాజీ జెడ్పీటీసీ రామనతిరుపతిరెడ్డి, మండల కన్వీనర్ గజ్జల వెంకటేశ్వరరెడ్డి, నాయకులు వై నాగూర్ యాదవ్, జేసీఎస్ కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం, మండల కో ఆప్షన్ సభ్యుడు హమీన్, సర్పంచ్ టి.సురేష్‌బాబు, గజ్జల నాగేశ్వరరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో బహిరంగ సభకు తరలివెళ్లారు.

పీసీపల్లి: మండలంలోని నుంచి అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి , ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, సొసైటీ ప్రెసిడెంట్ పోలు జయరామిరెడ్డి, యర్రంరెడ్డి మోహన్ రెడ్డి, మూలె నారాయణరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శీలం సుదర్శనం, యూత్ నాయకులు మేకల మాల్యాద్రి, సేవాదళ్ అధ్యక్షుడు మూలె రాజశేఖర్ రెడ్డి ఎంపీటీసీలు, సర్పంచ్‌ల ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. పీసీపల్లి మండలం పాలేటి గంగమ్మ ఆలయం వద్ద ఘన స్వాగతం పలికారు. అనంతరం జంక్షన్‌లో జరుగు భారీ బహిరంగ సభకు తరలివెళ్లారు.

హనుమంతునిపాడు: మండలంలోని అన్ని పంచాయతీల నుంచి మేమంతా సిద్ధం సభకు భారీగా తరలివెళ్లారు. ఎంపీపీ గాయం సావిత్రి, కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్ణారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మేకపోగు గురుప్రసాదు, ఎంపీటీసీ నారాయణ స్వామి, రాజు, వైఎస్ ఎంపీపీ బెంజి, గృహ సారథుల కన్వీనర్ మద్ది తిరుపతయ్య, సర్పంచ్ పల్లపోలు శ్రీనివాసులరెడ్డి, ఎస్ మధుసూదన్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, కొండారెడ్డి, కత్తిరాజారావు, ఏరువ వెంకటరెడ్డి, మైనార్టీ సంఘ అధ్యక్షుడు షేక్ మౌలాలీ, సర్పంచ్‌లు ఎంపీటీసీలు, అభిమానులు భారీగా తరలివెళ్లారు.

కదం తొక్కిన వైఎస్సార్ సీపీ శ్రేణులు

మర్రిపూడి/సింగరాయకొండ(మర్రిపూడి)/కొండపి(మర్రిపూడి): పొదిలి సమీపంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మేమంతా సిద్ధం ఎన్నికల ప్రచార బహిరంగ సభకు కొండపి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు. మర్రిపూడి, సింగరాయకొండ, కొండపి మండలాల నుంచి ప్రత్యేక వాహనాలు, బస్సుల్లో సభా ప్రాంగణానికి చేరుకుని సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రసంగాన్ని శ్రద్ధగా ఆలకించారు.

కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర బహిరంగ సభకు పార్టీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, ఎంపీపీ ప్రకాశం, మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, నాయకులు వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, మాలే మాలకొండారెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, చింతం శ్రీను, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్ మాణిక్యరావు, లక్ష్మీ మోహన్, ఎంపీటీసీ, సర్పంచ్‌లు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పామూరు: మేమంతా సిద్ధం బస్సు యాత్రకు మండలం నుంచి భారీగా తరలివెళ్లారు. పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి ఆధ్వర్యంలో బహిరంగ సభకు వెళ్లారు. ఎంపీపీ, గంగసాని లక్ష్మి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, కోఆప్షన్ షేక్.నాయబ్‌రసూల్, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్.చాంద్‌బాషా, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయబాస్కర్‌రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.

- ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు, జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, పార్టీ మండల అధ్యక్షుడు బి.వెంకటయ్య ఆధ్వర్యంలో సీఎస్ పురం నుంచి తరలివెళ్లారు. వైస్ ఎంపీపీలు దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజనావెంకటరెడ్డి, కోఆప్షన్ మహబు, ముత్యాల భారతీనారాయణరెడ్డి, మైనారిటీసెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్.బుజ్జి, జేసీఎస్ కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, నారాయణస్వామి ఆలయ మాజీచైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో తరలివెళ్లారు.


పామూరు నుంచి తరలిన నేతలు


మర్రిపూడి : కాకర్ల నుంచి సిద్ధం సభకు బయలుదేరిన వైఎస్సార్ సీపీ శ్రేణులు


పీసీపల్లి నుంచి బహిరంగ సభకు తరలివెళ్తున్న నాయకులు


కొండారెడ్డిపల్లి నుంచి వెళుతున్న నేతలు


కనిగిరి నుంచి తరలివెళుతున్న నేతలు, కార్యకర్తలు


సీఎస్‌పురం నుంచి తరలుతున్న నేతలు